# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 241 | హైదరాబాద్ | బుధవారం 18-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

వెనిజువెలా ఇక అమెరికా రాష్ట్రమా?.. ట్రంప్ 'స్టేట్‌హుడ్' పోస్ట్‌తో ప్రకంపనలు!

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి



- యువతను లక్ష్యంగా చేసుకుని ఏఐ జనరేటెడ్ వీడియోలు వస్తున్నాయన్న సజ్జనార్
- అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడాలని హనీట్రాప్ చేస్తున్నారని హెచ్చరిక
- వారు సూచించే యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోవద్దన్న సజ్జనార్

11లో



## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

- రెండు రోజుల క్రితం పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై ఈగల్ పోలీసుల దాడి
- 11 మందిని పరీక్షించగా ఆరుగురికి పాజిటివ్
- పైలట్ రోహిత్ రెడ్డి, మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

11లో

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం.. కేసీఆర్, కేటీఆర్ వస్తారా?

- మహేశ్ కుమార్ గౌడ్ సవాల్
- తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం
- డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడానికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమన్న మహేశ్ గౌడ్
- ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని వ్యాఖ్య
- ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్న
- డ్రగ్స్ పేరెత్తగానే బీఆర్ఎస్ నేతల పేర్లే ఎందుకు వస్తున్నాయని నిలదీత

11లో




ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు

## రష్యాలో చికిత్స..

### ఖండించిన ఇరాన్

- మొజ్తబాను చికిత్స కోసం మాస్కోకు తరలించినట్లు కథనాలు
- ప్రచారాన్ని ఖండించిన రష్యాలోని ఇరాన్ రాయబారి
- ఇది కొత్త తరహా మానసిక యుద్ధమన్న ఇరాన్ రాయబారి




11లో

## భవానీపూర్ బరిలో మమత..

11లో

- మరోసారి దీదీ సువేందు అధికారి పోరు
- వచ్చే నెల బెంగాల్ ఎన్నికలు... భవానీపూర్ నుంచి బరిలో మమతా బెనర్జీ
- దీదీకి ప్రత్యర్థిగా బీజేపీ నేత సువేందు అధికారి
- 2021లో నందిగ్రామ్‌లో మమతపై గెలిచిన సువేందు
- మొత్తం 291 స్థానాల్లో పోటీ చేస్తున్న తృణమూల్ కాంగ్రెస్
- 226 సీట్లు గెలుస్తామని దీదీ ధీమా





## దివ్యాంగులకు చంద్రబాబు ఉగాది కానుక.. నేడు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభం

11లో



## అటవీ భూమిలో 'నమిశ్రీ' అక్రమ సామ్రాజ్యం!

11లో

- అమాయకులను తడిగుడ్డతో గొంతు కోస్తున్న వైనం..
- వెయ్యి కోట్ల సర్కారు భూమి స్వాహా.. పక్కా స్కెచ్‌తో కబ్జా పర్వం
- అనుమతులు ఒకచోట.. నిర్మాణాలు మరోచోట.. ఇదీ 'అరియా' లీల!
- ఫోర్జరీ పత్రాలతో హెచ్ఎండీఏకు బురిడీ.. ఎఫ్ఐఆర్ ఉన్నా ఆగని పనులు
- నాగోల్ బండ్లగూడ లో జరుగుతున్న అవినీతి తంతు.. సరూర్నగర్ సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్లు ఆపాలి..!
- మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి , ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, చర్యలు ఎక్కడ..!
- నాగోల్ సర్కిల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపుల మత్తులో నోటీసులు కూడా ఇవ్వలేని పరిస్థితి..
- పత్తాలేని..స్థానిక ఫారెస్ట్ ఆఫీసర్..!
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్, నిఘా విభాగాలు, హైడ్రా రంగనాథ్, దృష్టి సారించి ఈ అవినీతి తంతును ఆపాలని స్థానికుల డిమాండ్..

మున్సిపల్ శాఖ మాత్యులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలి...!







ఒక అడవిలో వేటగాడు ఒక చిన్న గూడు కట్టుకోవడానికి అనుమతి పొందాడు. కానీ, అడవి కాపలాదారులు కాసుల కక్కుర్తితో కళ్లు మూసుకోవడంతో, ఆ వేటగాడు అడవిలోని సింహం వాటా భూమిని కూడా ఆక్రమించి కోటలు కట్టేశాడు. అమాయక పక్షులన్నీ అది చూసి ఆ కోటలో గూళ్లు కొనుక్కున్నాయి. తీరా రాజుకు తెలిసి కోటను కూల్చేయమంటే, నష్టపోయింది పక్షులే కానీ, జేబులు నింపుకున్న వేటగాడు, కాపలాదారులు కాదు!

**కథలో నీతి: అధికారుల అవినీతి ఆకలికి, సామాన్యుల కష్టార్జితం బలికాక తప్పదు.**



## మీ గ్రామం మీ చేతుల్లో.....

# సమాజ శ్రేయస్సు కొరకు కలసి పనిచేదాం...

**- ఎస్పీ డా. శబరీష్.,ఐపీఎస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17( భారత శక్తి ): మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల నిర్మూలన మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు మహబూబాబాద్ టౌన్‌లోని గ్రా= ఫంక్షన్ హాల్‌లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రామ సర్పంచులు, వార్డ్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు మరియు వైస్ చైర్మన్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి, ప్రమాదాల ప్రధాన కారణాలు, నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రాణ నష్టం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. “అ్రైవ్ అలైవ్ “ కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అలాగే సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించేందుకు, గతంలో సీసీ కెమెరాల సహాయంతో ఛేదించిన కేసుల ఫుటేజీలను ప్రదర్శించారు. గ్రామాల్లో మరియు పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి గ్రామంలో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, మత్తు పదార్థాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. గ్రామ స్థాయిలోనే డ్రగ్స్ నిర్మూలనకు ప్రజాప్రతినిధులు ముందుండాలని, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 మరియు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రత కోసం రూపొందించిన చెక్ లిస్ట్ పోస్టర్‌ను కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులందరి చేత ఆవిష్కరించారు. గ్రామాల్లో అమలు చేయాల్సిన ముఖ్య భద్రతా చర్యలు, యువత మార్గదర్శక అంశాలు ఇందులో పొందుపరచబడ్డాయని అన్నారు. అలాగే, గ్రామ అభివృద్ధి మరియు శాంతి భద్రతల పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ గ్రామ సర్పంచ్‌లకు జిల్లా ఎస్పీ డా. శబరీష్ గారు సన్మానం నిర్వహించి ప్రశంసించారు.

**జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ :**

“సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారు. యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచడం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చు. గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం మీరు ముందుండి పనిచేయాలి. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కట్టుబడి ఉంది. ప్రజల సహకారం ఉంటేనే సమాజంలో శాంతి, భద్రతలు



మెరుగుపడతాయి.” అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల్లో చైతన్యం పెంచి, గ్రామ స్థాయిలో భద్రతా చర్యలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు గంద్రతి మోహన్, తిరుపతి రావు, కృష్ణ కిషోర్, సీఐలు, ఎస్.ఐలు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే పట్టాలు రద్దు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17(భారత శక్తి) నిర్మ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. తానూర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో సాగు చేయకుండా వాటిని ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా కొందరు మొరం వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను గుర్తించి, వారి పేరిట ఉన్న పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను అర్హులైన పేదలు సాగు నిమిత్తం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని ఇతరులకు విక్రయించడం లేదా వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17(భారత శక్తి):హాస్పటల్ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు, హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు, హాస్పిటల్ లోని సిబ్బంది హాజరు పట్టిక, స్టోర్ స్టాక్ రిజిస్టర్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, డ్యూటీ ఆర్డర్స్, రిజిస్టర్, వైద్య పరీక్షలు నిర్వహించే ఇండెంట్ రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ లను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హాస్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. వివిధ ఆరోగ్య సమస్యల వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి నిరుపేద సామాన్య ప్రజలు తదితరులు వైద్యం కోసం రావడం జరుగుతుందని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు , ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో నాణ్యమైన, వేగమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, డయాలసి స్ పేషంట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పేషంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేయాలని, హాస్పిటల్ ప్రాంతంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకో వాలని సూచించారు. హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందు లు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు, హాస్పిటల్ లో పేషెంట్లకు వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు



అందించడం జరుగుతుందని అన్నారు, కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, పాల్గొన్నారు.

## సూర్యాపేటలో మొదటిసారిగా...క్యాన్సర్‌కి శస్త్రచికిత్స



భారత శక్తి సూర్యాపేట బ్యూరో మార్చి 17 సూర్యాపేట జిల్లాలో మొదటిసారిగా క్యాన్సర్ కు అరుదైన వైద్యం మా అమ్మ హాస్పిటల్ లో నిర్వహించారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పి తో బాధ పడుతోంది. సూర్యాపేట లో మన అమ్మ హాస్పిటల్ లో సంప్రదించగా, డాక్టర్”నాగార్జున జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ స్కాన్ చేసి అపెండిక్స్ దగ్గర క్యాన్సర్ కణితి తయారయ్యిందని గుర్తించారు. డాక్టర్ “దాములూరి రాము (క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు)ఆధ్వర్యంలో 5 గంటలు శస్త్రచికిత్స నిర్వహించి కణితిని,అది వ్యాపించిన పేగు అంచులని తొలగించి మళ్లీ అశ్రీఅశీఎముఘ్రీ ఖఱుర్శీఎశీంఅం సర్జరీ చేసి విజయవంతంగా క్యాన్సర్ కణితిని మొత్తం తొలగించారు. డాక్టర్ నాగార్జున డాక్టర్ నాగ డాలియా వెన్న, డాక్టర్ ఇందిరా ,డాక్టర్ సుధీర్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంతో

# అధిక దిగుబడులు పొందొచ్చు

### రైతు అవగాహన కార్యక్రమంలో

### ఎంఏఓ వాసుదేవారెడ్డి, ఏఈఓ గోవర్ధన్



రేగొండ, మార్చి 17 ( భారత శక్తి): ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్ కొత్తపల్లి గ్రామాల్లోని రైతులకు మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏఈఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందుతూ,క్రిమిసంహారక రసాయన మందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఏఈఓ గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్ఎంఎన్ఎఫ్ పథకం కింద నారాయణపూర్ కొత్తపల్లి గ్రామాల్లోని 125 మంది రైతులను ఒక క్లస్టర్ గా ఎంపిక చేసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతోపాటు భూసారాన్ని పెంచుకోవచ్చుని అలాగే రసాయన రహిత పద్ధతుల్లో పండించే పంటలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎడిఎ, సిఆర్పి లు, పున్నం రాజిరెడ్డి, రవీందర్, గోపాల్ రావు,రమేష్,శ్రీనివాస్, శ్యామ్ రావు, బాలకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో

# అధిక దిగుబడులు పొందొచ్చు

**రైతు అవగాహన కార్యక్రమంలో ఎంఏఓ వాసుదేవారెడ్డి, ఏఈఓ గోవర్ధన్**

రేగొండ, మార్చి 17 (విజన్ ఆంధ్ర) ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్ కొత్తపల్లి గ్రామాల్లోని రైతులకు మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏఈఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందుతూ,క్రిమిసంహారక రసాయన మందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఏఈఓ గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్ఎంఎన్ఎఫ్ పథకం కింద నారాయణపూర్ కొత్తపల్లి గ్రామాల్లోని 125 మంది రైతులను ఒక క్లస్టర్ గా ఎంపిక చేసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతోపాటు భూసారాన్ని పెంచుకోవచ్చుని అలాగే రసాయన రహిత పద్ధతుల్లో పండించే పంటలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎడిఎ, సిఆర్పి లు, పున్నం రాజిరెడ్డి, రవీందర్, గోపాల్ రావు,రమేష్,శ్రీనివాస్, శ్యామ్ రావు, బాలకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి హై స్కూల్‌లో ఘనంగా

# గ్రాడ్యుయేషన్ డే వేడుకలు : అడ్మినిస్ట్రేషన్ సురేందర్ రెడ్డి...



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 17 (భారత శక్తి): భైంసా పట్టణంలోని వాసవి పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. కిండర్ గార్టెన్ నుండి మొదటి తరగతికి అడుగుపె డుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వేడుకలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. చిన్నారులు ప్రత్యేక దుస్తులతో, గ్రాడ్యుయేషన్ క్యాప్‌లతో పాల్గొని కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులు పాఠశాలలో నేర్చుకున్న విద్య, శిస్తు, సాంస్కృతిక విలువలను ప్రదర్శిస్తూ తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులు పాటలు, నృత్యాలు, చిన్న నాటికలు ప్రదర్శించి అందరినీ అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ బి. రాజేశ్వర్ మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభ్యాసంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో మంచి పునాది ఏర్పడితే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలను సులభంగా చేరుకోగలరని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పి. సాయినాథ్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుం దని తెలిపారు. ప్రిన్సిపాల్ హరిప్రసాద్, అడ్మిని స్ట్రేషన్ అధికారి సురేందర్ రెడ్డి కూడా విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేడుకలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సాహం, తల్లిదండ్రుల ఆనందం కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చాయి. మొత్తం మీద గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంతోషభరిత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించబడ్డాయి.



## మొరం త్రవ్వకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17(భారత శక్తి) జిల్లాలో అక్రమ త్రవ్వకాలపై జరిగే కట్టుదిట్టమైన చర్యల్లో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, సంయుక్తంగా సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో జరుగుతున్న మొరం త్రవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొరం త్రవ్వకాల నిర్వహణ విధానాన్ని పరిశీలించిఅనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ త్రవ్వకాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సంధ్యా రాణి, ఎస్.ఐ శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్, తదితరులు ఉన్నారు.

## సారంగాపూర్ గ్యాస్ గోదాంలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు - ప్రజలు ఆందోళన చెందవద్దు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17(భారత శక్తి) నిర్మల్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ సిలిండర్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, గోదాం నిర్వహణలో భద్రతా ప్రమాణాల లోపాలపై ఆమె ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత వినియోగదారులు ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని, నిర్ణిత గడువులోగా సిలిండర్లు గ్రామాలకు డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. సిలిండర్ల సరఫరాలో జాప్యం జరిగితే లేదా వినియోగదారులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని, యథావిధిగా సరఫరా జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా బ్లాక్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గోదాం లోపల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్న ప్రదేశంలో అవసరమైన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తక్షణమే తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జిల్లాలోని గ్యాస్ గోదాములను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలపై సమగ్ర చెక్‌లిస్ట్ రూపొందించాలని ఆదేశించారు. ఫైర్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటించని ఏజెన్సీలపై చట్టప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. గ్యాస్ గోదాముల నిర్వహణ, భద్రతా చర్యల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా మర వాది లక్ష్మి నారాయణను

# భారీ మెజారిటీతో గెలిపించాలి

మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 17: ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా అమర వాది లక్ష్మినారాయణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కన్యాకాపరమేశ్వరి అమ్మవారి కి పూజ చేసిన కామారెడ్డి ఆర్య వైశ్య ఈసి మెంబర్స్ మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్. జై అమర వాది జై జై అమర వాది అంటూ జేజేలు పలికారు.

# ఇంచార్జ్ సబ్ రిజిస్టర్‌గా దాసరి మునీందర్



ములుగు జిల్లా (ప్రతినిధి, మార్చి 17 భారత శక్తి) : ములుగు జిల్లాలో ఇంచార్జీ సబ్ రిజిస్ట్రార్ గా దాసరి మునీందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ కమిషనర్ కార్యాలయం నుండి జారి చేసిన ఉత్తర్వుల మేరకు ములుగు జిల్లా లో ఇటీవల సబ్ రిజిస్టర్‌గా పని చేసిన దిలీప్ చంద్ర గోపాల్ కరీంనగర్ డిఐజి కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఖమ్మం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన దాసరి మునీందర్ ములుగు ఇంచార్జీ సబ్ రిజిస్టర్ా పదవీ బాధ్యతలు చేపట్టాడు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి పూల బోకేను అందించి స్వాగతం పలికారు. ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ గా మంచి పేరు తెచ్చుకునే విధంగా పని చేస్తూ, ప్రజలకు అందు బాటులో ఉంటానని మునిందర్ తెలిపారు. వినియోగదారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందించి సకాలంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు కార్యాలయ సిబ్బంది స్రవంతి, రాజేష్, ఉదయ్ పాల్గొన్నారు.

## తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్...



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి17 తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు.. గత 20సంవత్సరాలు గా జర్నలిజం లో కొనసాగుతూ తన నేతృత్వంలో మీడియా 10 కేబుల్ టివిని స్థాపించారు...కాగా తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని మంగళ వారం ప్రకటించడం జరిగింది. హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా మీడియా 10 మీడియా ఛానల్ ఛైర్మెన్ గుండ్ల శ్రీనివాస్ ను రాష్ట్ర కమిటీ అధికారికంగా నియమించారు. ఈ పదవిలో శ్రీనివాస్ రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుండ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ కేబుల్ ఛానల్ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకి అందవలసిన పథకాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

## పారిశుధ్య పనులను

# పరిశీలించిన కౌన్సిలర్లు



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి) : ములుగుమున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య పనులను పరిశీలించిన పురపాలక సంఘం కౌన్సిలర్లు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగులో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగనున్నాయి. మున్సిపల్ ఛైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి, వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా ఆధ్వర్యంలో బైకాని అనూష, బైకాని సునీత, గంద్రకోట వాణి, గుంటోజు పావని, కొత్త సురేందర్ కౌన్సిలర్ల బృందం మంగళవారం 18వ వార్డులో పనులను పర్యవేక్షించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వాటినివెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు హమ్మయ్యా.. మా కాలనీలు అభివృద్ధి జరుగుతాయని, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న

# అసెంబ్లీ సమావేశాలలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక జీవో తీసుకురావాలి

**తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు- కందుకూరి యాదగిరి డిమాండ్**

సూర్యాపేట(భారత శక్తి) మార్చి 17 తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రవ్యాప్తంగా మీడియా రంగంలో కొనసాగుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక జీవో తీసుకురావాలని అందుకు ప్రభుత్వం వెంటనే కార్యచరణ రూపొందించి ఈ సమావేశాల్లోనే జీవో విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు హామీలు ఇస్తున్నారు కాలయాపన చేస్తున్నారు ప్రభుత్వాలకు తొత్తుగా ఉన్న పత్రికలలో మీడియాలలో పెద్ద పెద్ద అక్షరాలతో మేము జర్నలిస్టులకు అది చేస్తాం ఇది చేస్తామని రాయించుకుంటున్నారు ప్రచారాలు చేయించుకుంటున్నారు తప్ప జర్నలిస్టులకు చేసింది ఏమీ లేదు అన్నారు.జర్నలిస్టులను ప్రభుత్వల అవసరాలకు ప్రచారాలకే వాడుకుంటున్నారు.కూరలో కరివేపాకుల తీసి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలకు అనుకూలంగా నడుస్తున్న వేళ్ళ మీద లెక్కపెట్టగలిగే సంఖ్యలో ఉన్న మీడియానుమాత్రమే అన్ని రకాలుగా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్రంలో అన్ని మీడియాలలో కొనసాగుతున్న సుమారు 40 వేల మంది జర్నలిస్టులను విస్మరిస్తున్నారని యాదగిరి ఆరోపించారు.ఎన్నికలలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు జర్నలిస్టులకు సొంత ఇంటి కలను సహకారం చేయాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా యాజమాన్యాల ఒత్తిడి లేకుండా నూతనంగా విడుదల చేసిన జీవోను సవరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎలాంటి ఖర్చులు లేకుండా హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడాలని యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత ఐదు సంవత్సరాలుగా తమ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు సంబంధిత శాఖ మంత్రులకు మీడియా అకాడమీ చైర్మన్ లకు జిల్లా కలెక్టర్లకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చిన సందర్భాలను యాదగిరి గుర్తు చేశారు.ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక జీవోను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే రూపొందించి విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో కలిసి వచ్చే అన్ని యూనియన్లతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్, అబ్దుల్ అజీజ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు



---

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

# 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్- తేజస్ నంద్ లాల్ పవార్**

(భారత శక్తి సూర్యాపేట జిల్లా బ్యూరో)మార్చి 17 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, త్రాగునీరు, టాయిలెట్స్ వంటశాల, 6వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠం చదివించి మ్యాథ్స్ చేయించారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. స్కూల్ ఆవరణలో శిధిలావస్థలో ఉన్న స్కూల్




గదులను వాటి వివరాలను అడిగి తెలుసుకుని దానిని తొలగించి, సదనం చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ తహసిల్దార్ కవిత, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ - తేజస్ నంద్ లాల్ పవార్



భారత శక్తి (సూర్యాపేట జిల్లా బ్యూరో)మార్చి 17 హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ ని, అంతర్గత రోడ్లు, సభాస్థలిని, మొక్కలు నాటడం, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య,మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

---

# వడ దెబ్బకు రైతు మృతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి ):రైతు తాను సాగు చేసి వరి పొలం సమీపంలో పశువులను మేపుకుంటూ వడ దెబ్బతో తీవ్ర అస్వస్థకు గురై ఒక్కసారి కుప్ప కూలీ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన చేపూరి ఆయోధ్య (75) రోజు మాదిరిగానే ఇంటి నుంచి పశువులను తాను సాగు చేసి వరి పొలం సమీపంలో మెపడానికి తీసుకెళ్లిడు. పశువులను మేపుతున్న వేల ఎండ తీవ్రతతో వడ దెబ్బతో రైతు అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్ప కూలీ మృతి చెందారు. స్థానిక రైతులు గుర్తించి సపరి చర్యలు చేపట్టినా రైతు అప్పటికే మృతి చెందారు.స్థానిక రైతులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలకి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు.రైతు కు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.రైతు అయోధ్య మృతితో కంబాలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 2027 జనాభా గణనను

# రెండు దశల్లో నిర్వహిస్తాం

**: అదనపు కలెక్టర్ మధుమోహన్**

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 17: జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని,

మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు. ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగంతో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతులపై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో



ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని, అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎమ్ఎమ్ఎస్ పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారుఈ శిక్షణలో సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఓ మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ హాస్పిటల్ లలో సాధారణ ప్రసవాలు పెంచాలి

### జిల్లా కలెక్టర్- తేజస్ నంద్ లాల్ పవార్

భారత శక్తి సూర్యాపేట జిల్లా బ్యూరో మార్చ్ 17 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వైద్య నిపుణలచే ప్రతి పి హెచ్ సి లో మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందనీ వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.దీనిలో భాగంగా మంగళవారం మేళ్ల చెర్వు పి హెచ్ సి లో జరిగే మెడికల్ క్యాంప్ ను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మెడికల్ క్యాంప్ ల ద్వారా జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, మహిళలకు గర్భశాయ ముఖ కాన్సర్ ను గుర్తించే టాప్ స్పెయర్, కంటికి సంబందించి కాంట్రాక్ట్ లోపం,బి పి షుగర్, చిన్న పిల్లలో ఎత్తు, పోషకాహార లోపాలకు చెందిన వైద్య నిపుణులు రోజుకొక్క పి హెచ్ సి కి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందించటం తో పాటు ఆరోగ్యం మెరుగు పడేలా పలు సూచనలు ఇస్తారని ఇంకా ఏమైనా శస్త్ర చికిత్స లు చేయాల్సివచ్చిన, మెరుగైన వైద్యం కోసం జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేయటం జరుగుతుందని అన్నారు.మంగళవారం మేళ్లచెర్వు లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో 300 మంది ఓపి నమోదు అయ్యారని తెలిపారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న తీరు పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.పిహెచ్ సి లలో సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రజలను ఆహగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన - కలెక్టర్ మేళ్లచెర్వు మండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో కలెక్టర్ హాస్టల్ లోని గదులను వంట గదిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.విద్యార్థులను ప్రతి రోజు వంట బాగుంటుందా ? మెను ప్రతిరోజు అమలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం జరుగుతున్న పదవతరగతి వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ట్ లో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొనిరావాలని కోరారు.కలెక్టర్ వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ మాధవ్ కుమార్, డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు యస్వంత్, మణి, ప్రజ్ఞ, సాయి శ్రీ, వెంకటేష్, సమీర, మెడికల్ అధికారి, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఇన్చార్జి తహసిల్దార్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ బచ్చు పద్మావతి, ఉప సర్పంచ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు





# బీజేపీ శిక్షణ తరగతులకు హాజరైన భూపాల్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. చందుపట్ల కీర్తి రెడ్డి



రేగొండ మార్చి 17 (భారత శక్తి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రేగొండ మండలంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్లో రేగొండ గోరుకొత్తపల్లి శాయంపేట మండలాల సంయుక్త ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించబడినవి . ఈ కార్యక్రమం పార్టీ శక్తివంతమైన సంస్థాగత నిర్మాణానికి, సైద్ధాంతిక బలోపేతానికి కీలక వేదికగా నిలిచింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి కార్యకర్తలకు సమగ్ర మార్గదర్శనం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణ, ప్రజా సేవా దృక్పథంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి గారు మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన ఏకాత్మ మానవ దర్శనం బీజేపీ యొక్క ప్రాథమిక సిద్ధాంతమని తెలిపారు. 1965లో ఆయన ప్రవేశపెట్టిన ఈ సిద్ధాంతం మనిషిని కేవలం ఆర్థిక కోణంలో కాకుండా, శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల సమగ్ర సమన్వయంగా చూడాలని సూచిస్తుందని వివరించారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న “అంత్యోదయ” భావనను ప్రతి కార్యకర్త తన ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ యొక్క సైద్ధాంతిక పునాదులు అయిన హిందుత్వ, సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమగ్రత, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత వంటి అంశాలపై కార్యకర్తలకు సవివరంగా వివరించారు. ఈ సిద్ధాంతాలు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సమాజ అభ్యున్నతికి దోహదపడే మార్గదర్శకాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, నిబద్ధతతో, సేవాభావంతో పనిచేస్తేనే పార్టీ బలపడుతుందని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ బలపడటానికి శిక్షణ తరగతులు అత్యంత కీలకమని తెలిపారు. నాడు పండిట్ దీన్ దయాళ్ గారు చూపిన దార్శనికతే నేడు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సుపరిపాలనకు, సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన మార్గదర్శకంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నీ “అంత్యోదయ” స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నాయని వివరించారు. అలాగే 1953లో ప్రారంభమైన క్రమశిక్షణాయుత శిక్షణా సంప్రదాయం నేటికీ బీజేపీకి అతిపెద్ద సంస్థాగత బలం అని, అదే పార్టీ విజయాలకు మూలకారణమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ రాష్ట్ర నాయకులు వెన్నం పెల్లి పాపయ్య చదువు రామచంద్ర రెడ్డి మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి గారు పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు గారు రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకుల మొగిలి గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు గారు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గారు రామకృష్ణ గారు మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్, గన్ రెడ్డి లింగారెడ్డి, ఎయిఎవి నాయకులు కనపర్తి ఉపసర్పంచ్ రమేష్ గుర్రం ఎయిఎవి నాయకులు మాత శంకర్, కౌడగాని రాకేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎల్లవుల రాజు, ఏరాబటి శివ, సారువు కుమార్, మండల కోశాధికారి పింగిల్ రవీందర్ రెడ్డి, మండల నాయకులు సాదు దేవేందర్, రమేష్,. రాజేందర్,నాయకులు నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మేడారంలో బ్యాంకు ఏర్పాటు చేయాలి

### : టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లో ఏదైనా ప్రభుత్వ బ్యాంకు మేడారం బ్రాంచ్ ఏర్పాటు చేయాలని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకు మేడారం ప్రాంతం లో ఏర్పాటు చేసినట్లు అయితే చుట్టు ప్రక్కల ఉన్న 18 గ్రామాలలోని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. బయక్కపేట, కాల్వపల్లి నార్లపూర్ వెంగ్లాపూర్ గోనేపల్లి వాళ్ళు గోవిందరాపేట కు సుమారుగా 30 కిలోమీటర్లు దూరం వెళ్తున్నారు. కన్నెపల్లి, కొత్తూరు ఊరట్టం, మేడారం వాళ్ళు తాడ్వాయి పోవడానికి చాలా ఇబ్బంది గా ఉందని . మేడారం ప్రాంతం ప్రత్యేక మండలం గా ఏర్పాటు అయితే ఎలాగో బ్యాంకు వస్తుంది కానీ ప్రజల లో అసంతృప్తి రాకముందే బ్యాంకు ఏర్పాటు చేయాలని, బ్యాంకు ఏర్పాటు కోసం త్వరలో ములుగు కలెక్టర్ కి, ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం ఇస్తామన్నారు. మేడారం లో బ్యాంకు ఏర్పాటు చేయాలి అని వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు మహిళా లు యువత ప్రతి ఒక్కరు స్పందించి బ్యాంకు సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

### - బచ్చాయి పల్లి, సీతారాం పల్లి గ్రామాల్లో అభివృద్ధిపనులకు శంకుస్థాపన

### - కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ



భారత శక్తి - సిద్దిపేట ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధికి సాధ్యమని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధి లోని బచ్చాయిపల్లిలో జీపి భవనం,సీతారాం పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో బచ్చాయిపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, డ్రైనేజీ నిర్మాణానికి 30 లక్షల రూపా యలు అలాగే సీతారాంపల్లి సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులతో నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భవిష్యత్తులో గ్రామాల మౌలిక వసతులు మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం ప్రేమలత యాదగిరి, ఉప సర్పంచ్ అనుపమ, మండల శాఖ నాయకులు గుర్రం అంజిరెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్, దేవిరెడ్డి రాజారెడ్డి, బాబురెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు రాజ బహదూర్ రెడ్డి,అరవింద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు మౌలిక వసతులకు

# జనగణన ఉపయోగపడుతుంది



### : అదనపు కలెక్టర్ మహేందర్ జి

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 భారత శక్తి) : ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళిక ల రూపకల్పన లో జనాభా గణన ఉపయోగ పడుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి. హెచ్. మహేందర్ జి తెలిపారు. జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా మంగళవారం హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న తొలి జనగణన అని, 2011 జనాభా గణన తర్వాత 2021 లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా, పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్, హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించ బడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా, తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించినట్లు తెలిపారు. జనాభా లెక్కలు సేకరించడం ఒక ముఖ్యమైన బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న పని అని ఆయన పేర్కొన్నారు. అందుకు అధికారులు శిక్షణ లో తెలియచేసే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధికారులు హోబాలాల్, సరళ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం, స్వయంగా చేయడం శిక్షణ లో వివరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయ వంతంగానిర్వహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈడిఎం దేవేందర్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి

: మధు యాష్కి గౌడ్

### మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



మల్కాజిగిరి, మార్చి 17: భారత శక్తి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కోరారు. మంగళవారం తార్నాకలోని మున్సిపల్ కార్యాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నేతృత్వంలోని ప్రతినిదూల బృందం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది.

**ప్రజా సమస్యలే అజెండాగా..** ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిలతో కలిసి మధుయాష్కి గౌడ్ స్థానిక సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాల కొరత, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రహదారుల మరమ్మతులు వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించిన నేతలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌ను కూడా కలిసి వినతిపత్రం అందజేశారు.

**భారీగా తరలివచ్చిన నేతలు..** ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే ఎల్బీనగర్ నియోజకవర్గ డివిజన్ల అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, దెంది శశిధర్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, గణేష్ నాయక్, దేవాలయ కమిటీల డైరెక్టర్ కంచర్ల కవిత, నాయకులు గణేష్ రెడ్డి, భీమిలి రామకృష్ణారెడ్డి, కొండోజు శ్రీనివాస్, సురేష్ యాదవ్, రేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సైదులు



మార్చి 17 ( భారత్ శక్తి ) జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం సైదులు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతామని, యువత పెడదారీన పడకుండా పకడ్బంది చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఇద్రీస్‌అలీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ ముసుగులో అవినీతి 'చిట్టా'..

# ఫోన్ పే ద్వారా రూ.14.77 లక్షల వసూలు!

### కరీంనగర్ లో ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం..

కరీంనగర్, మార్చి 17 భారత శక్తి, సాంకేతికతను సామాన్యులు సౌలభ్యం కోసం వాడుతుంటే, కొందరు అవినీతి తిమింగలాలు మాత్రం లంచాల వసూళ్లకు రహదారిగా మార్చుకుంటున్నారు. కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ (వర్క్స్ అకౌంట్స్) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఈగల మధుసూదన్ ఉదంతం ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. ఏకంగా రూ.14,77,003 మొత్తాన్ని డిజిటల్ రూపంలో లంచంగా స్వీకరించి ఏసీబీ అధికారులకు చిక్కడం విస్మయానికి గురిచేస్తోంది.

బినామీ ఖాతా.. లంచాలకు అడ్డా!

సాధారణంగా లంచం అంటే చీకటి గదుల్లో, రహస్య ప్రాంతాల్లో చేతులు మారే నగదు అని అనుకుంటాం. కానీ మధుసూదన్ పంథా వేరు. ఎవరికీ అనుమానం రాకుండా భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌లో ఒక బినామీ ఖాతాను తెరిచారు. ఏడాది కాలంగా తనకు కావాల్సిన అక్రమ సంపాదనను సదరు బినామీ ఖాతాకు అనుసంధానించబడిన ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవూవ) ద్వారా నేరుగా జమ చేయించుకున్నారు. ఏసీబీ విశ్లేషణలో తేలిన నగ్నసత్యాలు:




గత ఏడాది కాలంగా జరిగిన లావాదేవీలను నిశితంగా పరిశీలించిన అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి.

మొత్తం లంచం: రూ. 14,77,003.

పద్ధతి: డిజిటల్ చెల్లింపులు

బాధితులు: కాంట్రాక్టర్లు, పెండింగ్ బిల్లుల కోసం వచ్చే వ్యక్తుల నుంచి ఈ వసూళ్లకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం.

నిఘా నీడలో 'అకౌంట్స్' విభాగం

పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేయడంలో కీలక పాత్ర పోషించే సూపరింటెండెంట్ స్థాయి అధికారి, ఇలా పక్కా ప్రణాళికతో బినామీ ఖాతాలను నిర్వహించడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. నగదు రూపంలో తీసుకుంటే దొరికిపోతామన్న భయంతో డిజిటల్ మార్గాన్ని ఎంచుకున్నా, సాంకేతిక ఆధారాలే ఇప్పుడు అతడి మెడకు ఉరితాళ్లుగా మారాయి.


"అవినీతికి పాల్పడే వారు ఎంతటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడినా, చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఈ కేసులో ప్రతి రూపాయి లావాదేవీకి డిజిటల్ సాక్ష్యం ఉండటం నిందితుడికి గట్టి దెబ్బ." – ఏసీబీ ఉన్నతాధికారి వ్యాఖ్య.

ఈ ఘటనతో కార్యాలయంలోని ఇతర సిబ్బందిలోనూ వణుకు మొదలైంది. మరిన్ని బినామీ ఖాతాలు ఉన్నాయా? ఈ అక్రమ వసూళ్లలో ఇంకా ఎవరికైనా సంబంధం ఉందా? అనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# నగరాన్ని నందనవనంగా తీర్చిదిద్దాలి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్.

హైదరాబాద్, మార్చి 17 : భారత శక్తి,హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రతలో మేటిగా, సంపూర్ణ 'క్లీన్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆయన జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో తనిఖీలుజూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలోని దీనదయాళ్ నగర్, ఫిలిం నగర్, వినాయక నగర్ మరియు లోటస్ పార్క్ ప్రాంతాల్లో కమిషనర్ స్వయంగా పర్యటించారు. వీధుల వెంట నడుస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా ఉండాలని, ఎక్కడా అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు.జి.వి.పి లపై ప్రత్యేక దృష్టినగరంలో చెత్త కుప్పలు పేరుకుపోయే ప్రాంతాలైన 'గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల' (+ఛూ) నిర్మూలనపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని కమిషనర్ సూచించారు.చెత్త నిలిచే ప్రాంతాలను గుర్తించి, అక్కడ మొక్కలు నాటడం లేదా ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దాలి. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన కల్పించాలి.నిర్మాణ వ్యర్థాలు (జడణ ఔఖీరవ) ఎక్కడా పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలి. పరిశుభ్రతే ప్రాధాన్యంముఖ్యంగా ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడాలన్నా, ప్రజలు



ఆరోగ్యంగా ఉండాలన్నా పారిశుద్ధ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. "రహదారులు, అంతర్గత రోడ్లతో పాటు పార్కులు, సరస్సులు మరియు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు అద్దంలా మెరవాలి. ఎక్కడా మురుగు నీరు నిలవకుండా, చెత్తాచెదారం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ కమిషనర్. జోనల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు పారిశుద్ధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం హెలిపాడ్ కోసం తాటి చెట్లు నరకడం సరికాదు





- గీత కార్మికుల పొట్ట కొడితే ఊరుకోం
- తాటి చెట్ల నరికివేతను విరమించుకోవాలి
- మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగం గౌడ్ డిమాండ్

భారత శక్తి – సిద్దిపేట ప్రతినిధి సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా గీత కార్మికులకు ఉపాధినిచ్చే తాటి చెట్లను తొలగించడం కార్మికుల పొట్ట కొట్టడమేనని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నంగునూరు సహకార సంఘం మాజీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 22న ప్రారంభిస్తున్న సందర్భంగా ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న తాటి చెట్లను కొట్టి గీతా కార్మికుల పొట్ట కొట్టడం సబబు కాదని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నర్మెట గీతా కార్మికులతో కలిసి తాటి చెట్ల తొలగింపును అడ్డుకొని మాట్లాడారు. గ్రామంలో ఫ్యాక్టరీ ఏర్పాటయితే దాని చుట్టుపక్కల ఉన్న తాటి చెట్లతో గీతా కార్మికులకు ఎంతో ఉపాధి లభిస్తుందని ఆశించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ దిగేందుకు గీతా కార్మికులకు ఉపాధి నిచ్చే తాటి చెట్లను కొట్టేందుకు అధికారులు ఏర్పాటు చేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు గ్రామ గ్రామాన తాటి ఈత మొక్కలు నాటి ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ కూడా ఒక ఈత మొక్క కానీ తాటి మొక్క గాని నాటిన పాపాన పోలేదని మండిపడ్డారు. సీఎం హెలిప్యాడ్ దిగేందుకు అనువైన ప్రాంతం ఫ్యాక్టరీ వెనుక భాగంలో ఉన్నప్పటికీ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న రైతు పొలాలలోని తాటి చెట్లను తొలగించాలని అధికారులు ప్రయత్నాలు చేయడం తగదు అన్నారు. గ్రామంలో సుమారుగా 60 మంది గీతా కార్మికులు కులవృత్తి అయిన తాటి చెట్లపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తాటి చెట్ల తొలగింపు చర్యను మానుకొని వేరే ప్రాంతంలో హెలిపాడ్ దిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సహకార సంఘం మాజీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,, గీత కార్మిక సహకార సంఘం నాయకులు, యాదగిరిగౌడ్ రాములు గౌడ్, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, నాయకులు సతీష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, చింటూ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో ఎలాంటి పొరపాట్లు జరగొద్దు

- నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్
- అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచన
- జిల్లా కలెక్టర్ కె. హేమావతి



భారత శక్తి – సిద్దిపేట ప్రతినిధి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, విజయ ఎండి చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని మంగళవారం జిల్లా కలెక్టర్ కె. హేమావతి సందర్శించారు. ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభించడానికి అవసరమైన హెలిప్యాడ్ ఏర్పాటు, బహిరంగ సభా స్టేజ్ ఏర్పాటు, రైతు మేళాకు స్టాళ్ల ఏర్పాటు, ఫ్యాక్టరీ ప్రారంభానికి ఫ్యాక్టరీలో చేస్తున్న ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా వివిధ శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. హెలిపాడ్ ఏర్పాటు, బహిరంగ సభ, ఫ్యాక్టరీ ప్రారంభం, స్టాళ్లు, శిలాపలకం ఆవిష్కరణ తదతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్ ప్రకారం ఉండాలని, అదేవిధంగా ఈ కార్యక్రమానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని, అధికారులు సూచించిన విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ ఉపయోగపడే గొప్ప కార్యక్రమం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవమని అన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభంతో పాటు రైతు మేళాకు వచ్చే వేలాదిమంది రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పొందే ప్రయోజనాలను, వ్యవసాయ యాంత్రికరణ, పాడి పరిశ్రమ, పశువుల పెంపకం వలన కలిగే ప్రయోజనాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, వ్యవసాయ, ఆర్టికల్చర్, ఆర్ అండ్ బీ, పోలీస్, ఆయిల్ఫెడ్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మేడ్చల్ జిల్లా, మార్చి 17 : (భారత శక్తి ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి వారికి పరిష్కారం అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకొని జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి ప్రత్యేక చొరవతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో మీ సమస్యలను చర్చించి నియమ నిబంధనల అనుగుణంగా పరిష్కరిస్తామని తెలిపారు. మీరు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తను తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆశావర్కర్లు సంతోషం వ్యక్తం చేసి తమ సమస్యల, డిమాండ్ లను తెలియజేస్తూ దరఖాస్తును అదనపు కలెక్టర్ కు అందజేసారు.

## ధర్మాజిపేట పాఠశాలకు ఆర్ఓ వాటర్ ప్లాంట్ బహుకరణ




భారత శక్తి – సిద్దిపేట ప్రతినిధి సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మద్దుల గాల్ రెడ్డి ప్రోత్సాహంతో మద్దుల రాజీవ్ రెడ్డి (ఖాజీపూర్) సహకారంతో ఆర్ఓ వాటర్ ప్లాంట్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్మేట యేసురెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి విద్యార్థుల తరుపున దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, సి.ఆర్.పి. నవీన్, రాజేందర్,పాఠశాల సిబ్బంది ు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యం పై రైతులు చూపాలి

- రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచన
- ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం - రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ
- దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య



భారత శక్తి – సిద్దిపేట ప్రతినిధి నేటి సమాజంలో రైతులు అవసరానికి మించి పంట పొలాల్లో రసాయన ఎరువులు వాడుతున్నారని తద్వారా పర్యావరణం కలుషితమై అనారోగ్యాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని, వాటిని అధిగమించడానికి ప్రకృతి వ్యవసాయం ఒక్కటే పరిష్కారమన్నారు దుబ్బాక డివిజన్ ఏ.డి.ఏ కాంపాటి మల్లయ్య. రైతులు ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి పెంచుకొని రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక రైతు వేదికలో ప్రకృతి సేద్యంపై హైదరాబాద్ కమిషనరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రైతులు సహజసిద్ధ పద్ధతులను అనుసరించి ప్రకృతిలో లభించే వనరులను వినియోగించి పంటలను పండించాలని సూచించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ఉత్పత్తి కోసం ప్రకృతి సేద్యం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు అందించారు. పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు సహజసిద్ధమైన పద్ధతులు, పశువుల ఎరువులు, జీవామృతం వంటి వాటిని ఉపయోగించాలని సూచించారు. అలాగే రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం దుబ్బాక డివిజన్ ఏ.డి.ఏ కాంపాటి మల్లయ్య మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. విచక్షణ రహితంగా పురుగుమందుల వినియోగం పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రేణుక, నరేష్, మనోజ్ఞ, సంధ్యతో పాటు దుబ్బాక ఎఫ్‌పీవో చైర్మన్ తీపిరెడ్డి రంగారెడ్డి, సీఈవో భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు అశోక్, నారాయణ, కనకయ్య, సాయిలు, సైదుగారి అనిల్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ అశ్లీలతపై కఠిన నియంత్రణ ఉండాల్సిందే

: కంగనా రనౌత్

* **వివాదాస్పదమైన 'కేడీ.. ది డెవిల్' సినిమాలోని పాట**
* **అశ్లీలతతో బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటోందన్న కంగనా రనౌత్**
* **దేశమంతా ఛీకొడుతున్నా వారికి సిగ్గు ఉన్నట్లు లేదని వ్యాఖ్య**



బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటూ, ప్రేక్షకులను ఆకర్షించడం కోసం అన్ని హద్దులను దాటేస్తోందని స్టార్ హీరోయిన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శించారు. చౌకబారు ట్రిక్కులతో అశ్లీలతను ప్రోత్సహిస్తున్న సినీ పరిశ్రమ తీరును దేశమంతా ఛీకొడుతున్నా, వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నట్లు అనిపించడం లేదని ఆమె మండిపడ్డారు. ఇలాంటి అభ్యంతరకర ప్రదర్శనలకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం బాలీవుడ్‌పై కచ్చితంగా కఠినమైన నియంత్రణ విధించాలని, అప్పుడే ఈ అశ్లీలతకు ఎండ్ కార్డ్ పడుతుందని కంగనా గట్టిగా నొక్కి చెప్పారు. అసలు ఈ వివాదం 'కేడీ.. ది డెవిల్' అనే కన్నడ చిత్రం కోసం రూపొందించిన హిందీ పాటతో మొదలైంది. ఈ పాటలోని సాహిత్యం పచ్చిగా, డబుల్ మీనింగ్ డైలాగులతో ఉందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. కేవలం సాధారణ ప్రజలే కాకుండా, ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ కూడా కమర్షియల్ సాంగ్ రైటింగ్ ఇంతగా దిగజారిపోవడం బాధాకరమంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో నోరా ఫతేహి నటించిన ఈ పాటను ఇప్పటికే యూట్యూబ్ నుంచి తొలగించారు. అంతేకాకుండా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయడం గమనార్హం.

## సినిమా


# ఇది నిజంగా సిగ్గుచేటు

లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్ లో నిర్వహించిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుక సందర్భంగా పలువురు సినీ దిగ్గజాలకు నివాళులర్పించారు. సినీ రంగంలో విశేషంగా రాణించిన టాలీవుడ్ దివంగత నటుడు కోట శ్రీనివాసరావు, బాలీవుడ్ దిగ్గజం ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి లాంటి నటులకు గుర్తు చేసుకున్నారు. అయితే తాజాగా ధర్మేంద్రకు ఆస్కార్ నివాళి అర్పించడంపై ఆయన భార్య హేమ మాలిని స్పందించింది. ఆస్కార్ వేదికపై ప్రసారం చేసిన మెమోరియంలో ధర్మేంద్ర ఫొటోలు లేకపోవడంపై ఫైర్‌అయ్యింది. 'ఇది నిజంగా సిగ్గుచేటు. మీరు గౌరవించకపోయినా ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ప్రేమిస్తున్నారు. ధర్మేంద్ర తన కెరీర్ లో ఎప్పుడూ ఎక్కువ అవార్డులు పొందలేదు. అలాంటప్పుడు ఆయన ఆస్కార్ల గురించి ఎందుకు పట్టించుకోవాలి? మా ఇద్దరికీ మన దేశంలో లభిస్తున్న ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. లాల్ పత్తర్, మీరా చిత్రాలలో నా ఉత్తమ నటనకు నాకు కూడా ఏ అవార్డూ రాలేదు. వ్యక్తిగతంగా, ధరంజీ వీటన్నిటి గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు! ఆయన అభిమానుల ప్రేమ అన్నింటికన్నా గొప్పది' అని చెప్పుకొచ్చింది.



# 'ఇచ్చిపడేసే' ప్రమోషన్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్‌కాంబోలో తెరకెక్కించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' మూవీ ఈనెల 19న గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్‌ప్రమోషన్స్ మరింతస్పీడప్ చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌యూసఫ్ గూడలో ప్రీ రిలీజ్ ఈవెంట్ అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో పవన్, హీరోయిన్లు శ్రీలీల, రాశీ ఖన్నా స్పెషల్‌అట్రాక్షన్‌గా నిలిచారు. తాజాగా శ్రీలీల వినూత్నంగా ఉస్తాద్ మూవీ ప్రమోషన్ స్టార్ట్‌చేసింది. 'ఇచ్చి పడేసే గోత్రం.. ఇరగదీసే నక్షత్రం' ఉన్న టీషర్ట్‌ధరించి అలరించింది. ఎల్లుండి సినిమా రిలీజ్‌నేపథ్యంలో నటి వేసున్న ఈ టీషర్ట్ ప్రస్తుతం తెగవైరల్ వైరల్‌అవుతోంది. ఇక మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. అశుతోష్ రాణా, నవాబ్ షా, అవినాష్, గౌతమి కీలక పాత్రల్లో నటించారు.







# నేనే గెలిచా

నేషనల్‌క్రష్‌రష్మిక, విజయ్ దేవరకొండ (విరోష్‌జోడి) పెండ్లి ఇటీవలే గ్రాండ్‌గా జరిగింది. తాజాగా రష్మిక తమ హల్దీ వేడుకకు సంబంధించిన పిక్స్ షేర్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. 'మా హల్దీ వేడుక హోలీలా మారిపోయింది. మేమంతా రంగులతో పూర్తిగా తడిసి ముద్దయ్యాం. నా జుట్టుపై పడిన ఎరుపు రంగు ఇప్పటికీ అలాగే ఉంది. అంతేకాదు ఆరోజు (ఫిబ్రవరి 25) ని ర్వహించిన ఆట లన్నింటి లో నేనే గెలిచా.. విజ్జూ (విజయ్) కూడా నా టీమే, నా టీమ్ సహకారం వల్లే అది సాధ్యమైంది. ఈ వేడుక ఎన్నో మధుర జ్ఞాపకాలకు చిరునామా అయింది. మేము ఆతిథ్యం పొందిన ప్రముఖ హోటల్ ఐటీసీ మెమెంటోస్‌కు థ్యాంక్స్. ఆ ప్రదేశంలోని వాతావరణం, సిబ్బంది, సేవలు, ఫుడ్ అన్నీ అద్భుతంగా ఉన్నాయి. మా పెండ్లి విజన్‌ను డిజైనర్ అనామిక అద్భుతంగా నిజం చేసింది. మా ఇద్దరి జర్నీ ఇప్పుడే మొదలైంది' అంటూ ఎమోషనల్ అయ్యింది. రష్మిక పంచుకున్న హల్దీ ఫొటోలు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యాయి.



## విజయ్, త్రిష రూమర్స్‌పై ఖుష్బూ ఫైర్..

# వారిది పైశాచిక ఆనందం!



తమిళ స్టార్ హీరో, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ అధినేత విజయ్, ప్రముఖ నటి త్రిషల వ్యక్తిగత జీవితంపై గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై సీనియర్ నటి ఖుష్బూ సుందర్ తీవ్రంగా స్పందించారు. ఇతరుల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చి, అసత్య ప్రచారాలు చేసే వారిపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రూమర్స్ సృష్టిస్తున్న వారి తీరును ఆమె తప్పుబట్టారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఖుష్బూ... "విజయ్, త్రిష ఇద్దరూ నాకు వ్యక్తిగతంగా బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష గురించి చెప్పాలంటే, నేను చూసిన గొప్ప మహిళల్లో ఆమె ఒకరు. ఆమె చాలా మృదుస్వభావి, ఎంతో హుందాగా ప్రవర్తిస్తారు. అలాంటి వ్యక్తిత్వం ఉన్న మహిళపై అనవసరంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం చాలా బాధాకరం" అని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒకరు తుమ్మినా కూడా దాన్ని విమర్శించే దుస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రూమర్స్ సృష్టించే వారి మనస్తత్వంపై ఖుష్బూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కొందరు ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ఆసక్తితో వారి గురించి తప్పుగా మాట్లాడుతూ ఒక రకమైన పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెలబ్రిటీల ప్రైవసీకి భంగం కలిగించే ఈ సంస్కృతి ఇప్పుడు చెన్నైలో కూడా ఎక్కువ కావడం విచారకరం" అని ఆమె విమర్శించారు. ఇలాంటి కామెంట్లు చేసే వారిలో చాలా మంది అనామకులేనని, వారి మాటలను పట్టించుకుని విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని త్రిషకు సూచించారు. విజయ్ రాజకీయ రంగ ప్రవేశం నేపథ్యంలో ఈ రూమర్స్ ఆయన కెరీర్‌పై ప్రభావం చూపుతాయా అన్న ప్రశ్నకు కూడా ఖుష్బూ స్పందించారు. "ప్రజలకు ఎవరికి ఓటు వేయాలో బాగా తెలుసు. ఒక నాయకుడి వ్యక్తిగత జీవితాన్ని, రాజకీయాలను ముడిపెట్టడం సరైన పద్ధతి కాదు. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయం. దాన్ని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదు" అని స్పష్టం చేశారు. సెలబ్రిటీల గురించి రూమర్స్ రావడం సహజమే అయినా, అవి వారి గౌరవానికి భంగం కలిగించేలా ఉండకూడదని ఆమె హితవు పలికారు.

## దివంగత శ్రేదేవి ఆస్తి వివాదం..

# కోర్టుకు బోనీ కపూర్, జాన్వీ కపూర్



దివంగత సినీ నటి శ్రీదేవికి చెందిన ఆస్తి వివాదం ఇప్పుడు మద్రాస్ హైకోర్టుకు చేరింది. చెంగల్పట్టులోని 4.7 ఎకరాల స్థలంపై హక్కుల కోసం కొందరు వ్యక్తులు వేసిన దావాను సవాలు చేస్తూ ఆమె భర్త బోనీ కపూర్, కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషి కపూర్ జాయింట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించిన జస్టిస్ టి.వి. తమిళ్‌సెల్వి నేతృత్వంలోని ధర్మాసనం, మార్చి 26 వరకు తదుపరి చర్యలపై స్టే విధిస్తూ విచారణను వాయిదా వేసింది. అసలు వివాదం ఏమిటంటే.. 1988లో ఈస్ట్ కోస్ట్ రోడ్ సమీపంలోని ఈ ఆస్తిని శ్రీదేవి అన్ని చట్టబద్ధమైన పత్రాలను సరిచూసుకుని మరీ కొనుగోలు చేశారు. అయితే, ఆ స్థలానికి తామే అసలైన వారసులమంటూ మొదలియార్ కుటుంబానికి చెందిన కొందరు వ్యక్తులు సివిల్ దావా వేశారు. ఈ వివాదం ప్రస్తుతం చెంగల్పట్టు అదనపు జిల్లా కోర్టులో కొనసాగుతోంది. కాలం గడిచిపోతున్నా ఈ కోర్టులో ఈ వివాదానికి తెర పడలేదు. ఈ క్రమంలో, తమ వద్ద అన్ని ఆధారాలు సక్రమంగా ఉన్నాయని, ఈ అక్రమ దావాను కొట్టివేయాలని కోరుతూ బోనీ కపూర్ కుటుంబం మద్రాస్ హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ వేయడంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. దీనిపై పూర్తి స్థాయి విచారణ ఈ నెల 26న జరగనుంది.

# మెడికల్ క్యాంపు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*** ప్రభుత్వ హాస్పిటల్ లలో సాధారణ ప్రసవాలు పెంచాలి.**

*** జిల్లా కలెక్టర్- తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా, మార్చి 17 (భారత శక్తి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వైద్య నిపుణలచే ప్రతి పి హెచ్ సి లో మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందనీ వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.దీనిలో భాగంగా మంగళవారం మేళ్ల చెర్వు పి హెచ్ సి లో జరిగే మెడికల్ క్యాంప్ ను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మెడికల్ క్యాంప్ ల ద్వారా జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, మహిళలకు గర్భశాయ ముఖ కాన్సర్ ను గుర్తించే టాప్ స్పెయర్, కంటికి సంబందించి కాంట్రాక్ట్ లోపం,బి పి షుగర్, చిన్న పిల్లలో ఎత్తు, పోషకాహార లోపాలకు చెందిన వైద్య నిపుణులు రోజుకొక్క పి హెచ్ సి కి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందించటం తో పాటు ఆరోగ్యం మెరుగు పడేలా పలు సూచనలు ఇస్తారని ఇంకా ఏమైనా శస్త్ర చికిత్స లు చేయాల్సివచ్చిన, మెరుగైన వైద్యం కోసం జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేయటం జరుగుతుందని అన్నారు.మంగళవారం మేళ్లచెర్వు లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో 300 మంది ఓపి నమోదు అయ్యారని తెలిపారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న తీరు పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.పిహెచ్ సిలలో సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రజలను ఆహగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.



*** విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన - కలెక్టర్**

మేళ్లచెర్వు మండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో కలెక్టర్ హాస్టల్ లోని గదులను వంట గదిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.విద్యార్థులను ప్రతి రోజు వంట బాగుంటుందా ? మెను ప్రతిరోజు అమలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పదవతరగతి వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ట్ లో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొనిరావాలని కోరారు.కలెక్టర్ వెంట డిప్యుటీ డిఎంహెచ్ఓ మాధవ్ కుమార్, డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు యస్వంత్, మణి, ప్రజ్ఞ, సాయి శ్రీ, వెంకటేష్, సమీర, మెడికల్ అధికారి, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఇన్చార్జి తహసిల్దార్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ బచ్చు పద్మావతి, ఉప సర్పంచ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే పట్టాల రద్దు

**: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 17(భారత శక్తి): నిర్మ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. తానూర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో సాగు చేయకుండా వాటిని ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా కొందరు మొరం వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను గుర్తించి, వారి పేరిట ఉన్న పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను అర్హులైన పేదలు సాగు నిమిత్తం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని ఇతరులకు విక్రయించడం లేదా వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.




# వడ దెబ్బకు రైతు మృతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి ):రైతు తాను సాగు చేసి వరి పొలం సమీపంలో పశువులను మేపుకుంటూ వడ దెబ్బతో తీవ్ర అస్వస్థకు గురై ఒక్కసారి కుప్ప కూలీ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చేపూరి ఆయోధ్య (75) రోజు మాదిరిగానే ఇంటి నుంచి పశువులను తాను సాగు చేసి వరి పొలం సమీపంలో మెపడానికి తీసుకెళ్లిడు. పశువులను మేపుతున్న వేల ఎండ తీవ్రతతో వడ దెబ్బతో రైతు అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్ప కూలీ మృతి చెందారు. స్థానిక రైతులు గుర్తించి సపరి చర్యలు చేపట్టినా రైతు అప్పటికే మృతి చెందారు.స్థానిక రైతులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలకి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు.రైతు కు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రైతు అయోధ్య మృతితో కంబాలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# మేడారం లో బ్యాంకు ఏర్పాటు చేయాలి

*** టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్**



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లో ఏదైనా ప్రభుత్వ బ్యాంకు మేడారం బ్రాంచ్ ఏర్పాటు చేయాలని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకు మేడారం ప్రాంతం లో ఏర్పాటు చేసినట్లు అయితే చుట్టు ప్రక్కల ఉన్న 18 గ్రామాలలోని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. బయక్కపేట, కాల్వపల్లి నార్లపూర్ వెంగ్లాపూర్ గోనేపల్లి వాళ్ళు గోవిందరాపేట కు సుమారుగా 30 కిలోమీటర్లు దూరం వెళ్తున్నారు. కన్నెపల్లి, కొత్తూరు ఊరట్టం, మేడారం వాళ్ళు తాడ్వాయి పోవడానికి చాలా ఇబ్బంది గా ఉందని, మేడారం ప్రాంతం ప్రత్యేక మండలం గా ఏర్పాటు అయితే ఎలాగో బ్యాంకు వస్తుంది కానీ ప్రజల లో అసంతృప్తి రాకముందే బ్యాంకు ఏర్పాటు చేయాలని, బ్యాంకు ఏర్పాటు కోసం త్వరలో ములుగు కలెక్టర్ కి, ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం ఇస్తామన్నారు. మేడారం లో బ్యాంకు ఏర్పాటు చేయాలి అని వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు మహిళా లు యువత ప్రతి ఒక్కరు స్పందించి బ్యాంకు సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ పథకాలు మౌలిక వసతులకు జనగణన ఉపయోగపడుతుంది

**: అదనపు కలెక్టర్ మహేందర్ జి**

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 భారత శక్తి) : ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళిక ల రూపకల్పన లో జనాభా గణన ఉపయోగ పడుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి.హెచ్. మహేందర్ జి తెలిపారు. జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా మంగళవారం హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న తొలి జనగణన అని, 2011 జనాభా గణన తర్వాత 2021 లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా, పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్, హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించ బడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా



నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా, తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించినట్లు తెలిపారు. జనాభా లెక్కలు సేకరించడం ఒక ముఖ్యమైన బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న పని అని ఆయన పేర్కొన్నారు. అందుకు అధికారులు శిక్షణ లో తెలియచేసే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధికారులు హోబాలాల్, సరళ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, నగరంలోని వార్డులను సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం, స్వయంగా చేయడం శిక్షణ లో వివరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈ డి ఎం దేవేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ పోరాటం జిల్లా స్థాయి నుంచి ప్రారంభం

**- విజయవాడలో 'సురక్ష సంకల్ప కార్యశాల'**

విజయవాడ, మార్చి 17 (భారత శక్తి): భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (NACO), జిల్లా స్థాయిలో హెచ్ఐవీ నివారణ చర్యలను బలోపేతం చేసేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన ముమ్మర ప్రయత్నంలో భాగంగా, 18 మార్చి 2026న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో రాష్ట్ర స్థాయి 'సురక్ష సంకల్ప కార్యశాల'ను నిర్వహించనుంది. ఈ వర్క్‌షాప్‌కు భారత ప్రభుత్వ ఎన్ఏసీఓ (NACO) అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా అధ్యక్షత వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్, నేషనల్ హెల్త్ మిషన్ కమిషనర్ మరియు మిషన్ డైరెక్టర్ శ్రీ జి. వీరపాండియన్; ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె. నీలకంఠ రెడ్డి తో పాటు రాష్ట్రవ్యాప్త జిల్లా కలెక్టర్లు, అదనపు జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవీ నియంత్రణ పురోగతిని సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణను వీరంతా కలిసి రూపొందిస్తారు. విజయవాడలో జరగనున్న ఈ కార్యశాల




'మిషన్ ఎయిడ్స్ సురక్ష'లో ఒక భాగం. ఇది ఒక కేంద్రీకృత జాతీయ కార్యక్రమం, దీని ద్వారా దేశంలోని ఎక్కువగా హెచ్ఐవీ కేసులు నమోదయిన జిల్లాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాలను వేగవంతం చేయడానికి ఎన్ఏసీఓ (NACO) ప్రాధాన్యత కలిగిన రాష్ట్రాలతో వరుసగా చర్చలు జరుపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం వయోజన హెచ్ఐవీ ప్రాబల్యం 0.58 శాతంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 3,10,451 మంది హెచ్ఐవీ తో జీవిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీకాకుళం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి జిల్లా, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి, వై.ఎస్.ఆర్ కడప వంటి 23 ప్రాధాన్యత జిల్లాల్లో కార్యక్రమ అమలు, పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ జిల్లాల నుంచి కార్యక్రమ బృందాలు వర్క్‌షాప్‌లో పాల్గొని తమ పురోగతిని, సవాళ్లను వివరిస్తాయి. క్షేత్రస్థాయిలో హెచ్ఐవీ నివారణ ప్రచారాన్ని మరింత బలోపేతం చేసేందుకు లక్ష్యిత కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తాయి. విజయవాడలో జరిగే ఈ సురక్ష సంకల్ప కార్యశాల జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి భాగస్వాముల మధ్య ఉమ్మడి ప్రణాళిక కోసం ఒక వేదికగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఇది హెచ్ఐవీ నివారణ, పరీక్షల సేవలలో భారత్ అనుసరిస్తున్న సమన్వయ, డేటా ఆధారిత విధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. అలాగే చికిత్సలో అనుసంధానం, కొనసాగింపును మెరుగుపరచడం, హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో వైరల్ లోడ్ తగ్గించేందుకు, సున్నిత మరియు కీలక వర్గాలలో లక్ష్యిత అవగాహనను విస్తరించడం వంటి లక్ష్యాలను ఇది కలిగి ఉంది. ఇలాంటి జిల్లాకేంద్రీకృత కార్యక్రమాల ద్వారా, క్షేత్రస్థాయిలో సేవల పంపిణీని మెరుగుపరచాలని, 959599 లక్ష్యాల దిశగా పురోగతిని వేగవంతం చేయాలని ఎన్ఏసీఓ (NACO) లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజారోగ్యానికి ముప్పుగా ఉన్న ఎయిడ్స్ నిర్మూలన దిశలో భారత నిబద్ధతకు ఇదొక కీలక మైలురాయి.

# జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

హైదరాబాద్, మార్చి 17 (భారత శక్తి ): జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. జీవన్ రెడ్డి ఎపిసోడ్‌లో టీపీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నాయకుడని, తన తండ్రి సమకాలీకుడని తెలిపారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని అన్నారు. అలాంటి నాయకుడు గురించి పార్టీ సీరియస్‌గా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆయనతో స్నేహం ఉండటం వేరని, కానీ పార్టీ మారే అంశంపై చొరవ తీసుకోవాల్సింది పార్టీ అధ్యక్షుడే అని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక అంశంపై కూడా ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా జగ్గారెడ్డి పేరును ప్రస్తావించడంపై స్పందిస్తూ, ఆయన కూడా చాలా సీనియర్ నాయకుడు అన్నారు. శ్రీధర్ బాబు ఇంకా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు మరో ఐదేళ్లు అధికారంలో ఉండాలని అనుకోవడంలో తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచించారు. పార్టీలో కోఆర్డినేషన్ కమిటి కొత్తేమీ కాదని, కోఆర్డినేషన్ కోసమే దానిని వేస్తారని అన్నారు.

# బీజేపీ శిక్షణ తరగతులకు హాజరైన భూపాల్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. చందుపట్ల కీర్తి రెడ్డి

రేగొండ, మార్చి 17 (భారత శక్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రేగొండ మండలంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్‌లో రేగొండ గోరుకొత్తపల్లి శాయంపేట మండలాల సంయుక్త ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026 శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమం పార్టీ శక్తివంతమైన సంస్థాగత నిర్మాణానికి, సైద్ధాంతిక బలోపేతానికి కీలక వేదికగా నిలిచింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి కార్యకర్తలకు సమగ్ర మార్గదర్శనం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణ, ప్రజా సేవా దృక్పథంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి గారు మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన ఏకాత్మ మానవ దర్శనం బీజేపీ యొక్క ప్రాథమిక సిద్ధాంతమని తెలిపారు. 1965లో ఆయన ప్రవేశపెట్టిన ఈ సిద్ధాంతం మనిషిని కేవలం ఆర్థిక కోణంలో కాకుండా, శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల సమగ్ర సమన్వయంగా చూడాలని సూచిస్తుందని వివరించారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న "అంత్యోదయ" భావనను ప్రతి కార్యకర్త తన ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ యొక్క సైద్ధాంతిక పునాదులు అయిన హిందుత్వ, సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమగ్రత, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత వంటి అంశాలపై కార్యకర్తలకు సవివరంగా వివరించారు. ఈ సిద్ధాంతాలు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సమాజ అభ్యున్నతికి దోహదపడే మార్గదర్శకాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, నిబద్ధతతో, సేవాభావంతో పనిచేస్తేనే పార్టీ బలపడుతుందని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు



పార్టీ బలపడటానికి శిక్షణ తరగతులు అత్యంత కీలకమని తెలిపారు. నాడు పండిట్ దీన్ దయాళ్ గారు చూపిన దార్శనికతే నేడు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సుపరిపాలనకు, సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన మార్గదర్శకంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నీ "అంత్యోదయ" స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నాయని వివరించారు. అలాగే 1953లో ప్రారంభమైన క్రమశిక్షణాయుత శిక్షణా సంప్రదాయం నేటికీ బీజేపీకి అతిపెద్ద సంస్థాగత బలం అని, అదే పార్టీ విజయాలకు మూలకారణమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ రాష్ట్ర నాయకులు వెన్నం పెల్లి పాపయ్య చదువు రామచంద్ర రెడ్డి మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి గారు పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు గారు రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకుల మొగిలి గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు గారు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గారు రామకృష్ణ గారు మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్, గన్ రెడ్డి లింగారెడ్డి, బీజేవైఎం నాయకులు కనపర్తి ఉపసర్పంచ్ రమేష్ గుర్రం బీజేవైఎం నాయకులు మాత శంకర్, కౌడగాని రాకేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎల్లవుల రాజు, ఏరాబటి శివ, సారువు కుమార్, మండల కోశాధికారి పింగిల్ రవీందర్ రెడ్డి, మండల నాయకులు సాదు దేవేందర్, రమేష్,,రాజేందర్,నాయకులు నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మొరం త్రవ్వకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 17(భారత శక్తి) : జిల్లాలో అక్రమ త్రవ్వకాలపై జరిగే కట్టుదిట్టమైన చర్యల్లో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల, సంయుక్తంగా సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో జరుగుతున్న మొరం త్రవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొరం త్రవ్వకాల నిర్వహణ విధానాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ త్రవ్వకాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తో పాటు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సంధ్యా రాణి, ఎస్.ఐ శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి17: తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. గత 20సంవత్సరాలు గా జర్నలిజం లో కొనసాగుతూ తన నేతృత్వంలో మీడియా 10 కేబుల్ టివిని స్థాపించారు.కాగా తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని మంగళవారం ప్రకటించడం జరిగింది. హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా మీడియా 10 మీడియా ఛానల్ ఛైర్మెన్ గుండ్ల శ్రీనివాస్ ను రాష్ట్ర కమిటీ అధికారికంగా నియమించారు. ఈ పదవిలో శ్రీనివాస్ రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్



రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుండ్ల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ కేబుల్ ఛానల్ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకి అందవలసిన పథకాలు అందించే విధంగా కృషిచేయాలని కోరారు.



## ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా అమర వాది లక్ష్మి నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలి

**: మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్**

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 17: ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా అమర వాది లక్ష్మినారాయణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కన్యాకాపరమేశ్వరి అమ్మవారి కి కామారెడ్డి ఆర్య వైశ్య ఈసి మెంబర్స్ మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ప్రత్యేకపూజలు చేశారు. జై అమర వాది జై జై అమర వాది అంటూ జేజేలు పలికారు.

## ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక జీవో తీసుకురావాలి

*** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు- కందుకూరి యాదగిరి డిమాండ్**



సూర్యాపేట(భారత శక్తి) మార్చి 17:తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రవ్యాప్తంగా మీడియా రంగంలో కొనసాగుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక జీవో తీసుకురావాలని అందుకు ప్రభుత్వం వెంటనే కార్యచరణ రూపొందించి ఈ సమావేశాల్లోనే జీవో విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు హామీలు ఇస్తున్నారు కాలయాపన చేస్తున్నారు ప్రభుత్వాలకు తొత్తుగా ఉన్న పత్రికలలో మీడియాలలో పెద్ద పెద్ద అక్షరాలతో మేము జర్నలిస్టులకు అది చేస్తాం ఇది చేస్తామని రాయించుకుంటున్నారు ప్రచారాలు చేయించుకుంటున్నారు తప్ప జర్నలిస్టులకు చేసింది ఏమీ లేదు అన్నారు.జర్నలిస్టులను ప్రభుత్వల అవసరాలకు ప్రచారాలకే వాడుకుంటున్నారు.కూరలో కరివేపాకుల తీసి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు అనుకూలంగా నడుస్తున్న వేళ్ళ మీద లెక్కపెట్టగలిగే సంఖ్యలో ఉన్న మీడియాను మాత్రమే అన్ని రకాలుగా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్రంలో అన్ని మీడియాలలో కొనసాగుతున్న సుమారు 40 వేల మంది జర్నలిస్టులను విస్మరిస్తున్నారని యాదగిరి ఆరోపించారు.ఎన్నికలలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు జర్నలిస్టులకు సొంత ఇంటి కలను సహకారం చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా యాజమాన్యాల ఒత్తిడి లేకుండా నూతనంగా విడుదల చేసిన జీవోను సవరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎలాంటి ఖర్చులు లేకుండా హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడాలని యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత ఐదు సంవత్సరాలుగా తమ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు సంబంధిత శాఖ మంత్రులకు మీడియా అకాడమీ చైర్మన్ లకు జిల్లా కలెక్టర్లకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చిన సందర్భాలను యాదగిరి గుర్తు చేశారు.ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక జీవోను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే రూపొందించి విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో కలిసి వచ్చే అన్ని యూనియన్లతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్, అబ్దుల్ అజీజ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా దాసరి మునీందర్

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి) : ములుగు జిల్లాలో ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ గా దాసరి మునీందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ కమిషనర్ కార్యాలయం నుండి జారి చేసిన ఉత్తర్వుల మేరకు ములుగు జిల్లా లో ఇటీవల సబ్ రిజిస్టర్ గా పని చేసిన దిలీప్ చంద్ర గోపాల్ కరీంనగర్ డిఐజి కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఖమ్మం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన దాసరి మునీందర్ ములుగు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా పదవీ బాధ్యతలు



చేపట్టాడు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి పూల బోకేను అందించి స్వాగతం పలికారు. ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ గా మంచి పేరు తెచ్చుకునే విధంగా పని చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని మునిందర్ తెలిపారు. వినియోగదారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందించి సకాలంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు కార్యాలయ సిబ్బంది స్రవంతి, రాజేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ గ్రామం మీ చేతుల్లో సమాజ శ్రేయస్సు కొరకు కలసి పనిచేదాం

**: ఎస్పీ డా. శబరీష్.,ఐపీఎస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17 ( భారత శక్తి ): మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల నిర్మూలన మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు మహబూబాబాద్ టౌన్‌లోని PSR ఫంక్షన్ హాల్‌లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రామ సర్పంచులు, వార్డ్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు మరియు వైస్ చైర్మన్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి, ప్రమాదాల ప్రధాన కారణాలు, నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రాణ నష్టం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. "అర్రైవ్ అలైవ్ "



కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అలాగే సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించేందుకు, గతంలో సీసీ కెమెరాల సహాయంతో ఛేదించిన కేసుల ఫుటేజీలను ప్రదర్శించారు. గ్రామాల్లో మరియు పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి గ్రామంలో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, మత్తు పదార్థాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. గ్రామ స్థాయిలోనే డ్రగ్స్ నిర్మూలనకు ప్రజాప్రతినిధులు ముందుండాలని, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. OTPలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 మరియు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రత కోసం రూపొందించిన చెక్ లిస్ట్ పోస్టర్‌ను కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులందరి చేత ఆవిష్కరించారు. గ్రామాల్లో అమలు చేయాల్సిన ముఖ్య భద్రతా చర్యలు, యువత మార్గదర్శక అంశాలు ఇందులో పొందుపరచబడ్డాయని అన్నారు. అలాగే, గ్రామ అభివృద్ధి మరియు శాంతి భద్రతల పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ గ్రామ సర్పంచ్‌లకు జిల్లా ఎస్పీ డా. శబరీష్ గారు సన్మానం నిర్వహించి ప్రశంసించారు.

# వెనిజువెలా ఇక అమెరికా రాష్ట్రమా?.. ట్రంప్ 'స్టేట్‌హుడ్' పోస్ట్‌తో ప్రకంపనలు!

అమెరికా, మార్చి 17: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన విస్తరణవాద కాంక్షను మరోసారి చాటుకున్నారు. "వెనిజువెలా అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరవచ్చా? స్టేట్‌హుడ్.. ఎవరికైనా కావాలా?" అంటూ ఆయన చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రపంచ దేశాలను విస్మయానికి గురిచేస్తోంది. గతంలో కెనడాను 51వ రాష్ట్రంగా పిలిచిన ట్రంప్, గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించారు. కానీ, ఒక దేశం గురించి నేరుగా 'స్టేట్‌హుడ్' అనే పదాన్ని వాడటం ఇదే మొదటిసారి. జనవరి 2026లో అమెరికా జరిపిన మెరుపు దాడిలో వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అదుపులోకి తీసుకుని అమెరికాకు తరలించారు. అప్పటి నుంచి వెనిజువెలాను "మేమే నడుపుతాం" అని ట్రంప్ ప్రకటిస్తూ వస్తున్నారు. వెనిజువెలాలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలను అమెరికా కంపెనీలు స్వాధీనం చేసుకుంటాయని, ఆ దేశ మౌలిక సదుపాయాలను బాగు చేస్తామని ఆయన చెబుతున్నారు. ఇటీవల ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఏఐ (AI) ద్వారా రూపొందించిన కొన్ని మ్యాప్‌లను షేర్ చేశారు. వాటిలో కెనడా, వెనిజువెలా, గ్రీన్‌లాండ్.. అమెరికా జెండా కింద ఉన్నట్లు చూపించారు. "గ్రీన్‌లాండ్: అమెరికా టెరిటరీ 2026లో స్థాపించబడింది" అనే క్యాప్షన్ ఇవ్వడం ద్వారా తన ఉద్దేశాలను స్పష్టం చేశారు. ట్రంప్ చర్యలపై కెనడా, డెన్మార్క్ (గ్రీన్‌లాండ్ మాతృదేశం) ఇప్పటికే తీవ్రంగా స్పందించాయి. కెనడా ప్రధాని మార్క్ కార్నీ "ఇది కేవలం ట్రంప్ ఊహ మాత్రమే, వాస్తవం కాదు" అని కొట్టిపారేశారు. మరోవైపు వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్.. "వెనిజువెలా ఏ సామ్రాజ్యానికీ కాలనీ కాదు" అంటూ ట్రంప్ వ్యాఖ్యలను ఖండించారు.

# డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?

హైదరాబాద్, మార్చి 17 (భారత శక్తి): తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## భవానీపూర్ బరిలో మమత...

# మరోసారి దీదీ - సువేందు అధికారి పోరు

పశ్చిమ బెంగాల్, మార్చి 17: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్ నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో, బీజేపీ నేత, ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారికి, మమతకు మధ్య మరోసారి హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పేరును కాషాయదళం అధినాయకత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పుడు మమతా కూడా ఇదే స్థానం నుంచి బరిలో దిగుతుండడంతో అందరి దృష్టి భవానీపూర్ నియోజకవర్గంపైనే ఉండనుంది. గత 2021 ఎన్నికల్లో మమతా బెనర్జీ నందిగ్రామ్ నుంచి పోటీ చేయగా, సువేందు అధికారి ఆమెపై సుమారు 2,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు మమత... భవానీపూర్ నుంచి ఉపఎన్నికలో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు సువేందు అధికారి నేరుగా భవానీపూర్‌లోనే ఆమెతో తలపడనుండటం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది. రాబోయే ఎన్నికల కోసం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 291 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను మమత విడుదల చేశారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో, డార్జిలింగ్ పరిధిలోని 3 స్థానాలను మిత్రపక్షమైన బీజీపీఎంకు కేటాయించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తమ పార్టీ 226 కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని, రాష్ట్రంలోని కీలక అధికారులను బదిలీ చేయడం దీనికి నిదర్శనమని ఆరోపించారు. బీజేపీ రాష్ట్రంలో ఘర్షణలు సృష్టించేందుకు కుట్ర చేస్తోందని, ఏమైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే ఎన్నికల సంఘానిదే బాధ్యత అని హెచ్చరించారు. టీఎంసీ అభ్యర్థుల జాబితా విడుదలతో బెంగాల్ ఎన్నికల రాజకీయం మరింత రసవత్తరంగా మారింది.

# ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు రష్యాలో చికిత్స... ఖండించిన ఇరాన్

మార్చి 17 : ఇజ్రాయెల్‌తో కలిసి జరిపిన దాడుల్లో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తబా ఖమేనీ గాయపడినట్లు అమెరికా చెబుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో ఖమేనీకి చికిత్స అందించడం కోసం రష్యా రాజధాని మాస్కోకు తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్... ఖమేనీని వ్యక్తిగతంగా ఆహ్వానించారని వార్తలు వచ్చాయి. అయితే ఈ కథనాలను ఇరాన్ కొట్టిపారేసింది. రష్యాలోని ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ ఈ వార్తలను తోసిపుచ్చారని 'టాస్' న్యూస్ ఏజెన్సీ తెలిపింది. మొజ్తబా ఖమేనీని చికిత్స కోసం మాస్కోకు తరలించినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయని, ఇది కొత్త తరహా మానసిక యుద్ధమని కాజెమ్ జలాలీ పేర్కొన్నారు. ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన అవసరం, దాక్కోవాల్సిన అవసరం లేదని తెలిపారు. వారు ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటారని అన్నారు. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ముందు కూడా సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ వెనెజువెలా, రష్యాకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు అసత్య ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు మొజ్తబా చికిత్స కోసం రష్యా వెళ్ళినట్లు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై స్పందించేందుకు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ నిరాకరించారు. ఇజ్రాయెల్, అమెరికా దాడిలో మొజ్తబా తీవ్రంగా గాయపడ్డారని, ఆయన గుర్తుపట్టలేని విధంగా మారిపోయారని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఇటీవల తెలిపారు. మొజ్తబా బతికి ఉన్నారా లేదా అనే విషయం తనకు తెలియదని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 17 (భారత శక్తి): మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో తొమ్మిది మంది అధికారులతో సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పామ్ హౌస్‌లో ఇటీవల మద్యం పార్టీ తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకలో డ్రగ్స్ వినియోగిస్తున్నారనే సమాచారం రావడంతో ఈగల్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. 11 మందిని పరీక్షించగా ఇందులో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయిన వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, పైలట్ రోహిత్ రెడ్డి ఉన్నారు. పోలీసులు సోదాలకు వెళ్లిన సమయంలో నమిత్ శర్మ అనే వ్యక్తి వారి పైకి కాల్పులు జరిపాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో 11 మందిపై కేసు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డిని ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాలతోనే నమిత్ శర్మ కాల్పులు జరిపినట్లు అభియోగాలు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డితో పాటు ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు, ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, నమిత్ శర్మలను జడ్జి ముందు ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. దీనితో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## ఈ అమ్మాయిలు నిజం కాదు..

# వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక

హైదదరాబాద్, మార్చి 17 ( భారత శక్తి ): "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ కు దిగుతారని హెచ్చరించారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు.




యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా http://cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## అటవీ భూమిలో

# 'నమిశ్రీ' అక్రమ సామ్రాజ్యం!

**హైదరాబాద్, మార్చ్ 17, (భారత శక్తి)**

నిబంధనలంటే సామాన్యుడికి గుదిబండలు.. బడా రియల్టర్లకు మాత్రం రబ్బరు బ్యాండ్లు! అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారంలో 'నమిశ్రీ అరియా' ప్రాజెక్టు పేరుతో సాగుతున్న భూదందా చూస్తుంటే ఇది అక్షరాలా నిజమనిపిస్తోంది. అటవీ శాఖకు చెందిన పచ్చని భూములను, ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయల ఆస్తులను మింగేస్తూ.. కాంక్రీటు కోటలు కడుతున్నా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సర్వే నంబర్ల మాయాజాలంతో, ఫోర్జరీ డాక్యుమెంట్లతో సాగుతున్న ఈ 'రియల్' మాఫియా వెనుక ఉన్నది ఎవరు?

### 1. అనుమతుల మాటున 'అటవీ' కబ్జా!


**అనుమతుల వివరాలు:**

* RERA రిజిస్ట్రేషన్ నంబర్: 02400061375

HMDA బిల్డింగ్ పర్మిషన్ (BP) నంబర్: 001610/BP/HMDA/0341/g1/GHT/2023

నమిశ్రీ సంస్థ అరియా ప్రాజెక్టు కోసం సర్వే నంబర్ 121లో అనుమతులు పొందింది. కానీ గ్రౌండ్ రియాలిటీ చూస్తే విస్తుపోవాల్సిందే. అక్కడ ఉన్నది కేవలం 2 ఎకరాల 35 గుంటలే అయితే.. పక్కనే ఉన్న సర్వే నంబర్ 117/6కు చెందిన 4 ఎకరాల అటవీ భూమిని, సర్వే నంబర్ 122లోని మరో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రాజెక్టులో కలిపేశారు. అనుమతులు పొందిన విస్తీర్ణం కంటే రెట్టింపు స్థాయిలో ఆక్రమణలు జరగడం వెనుక అధికారుల అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### 2. ఏడీ స్కెచ్‌ను మింగేసిన 'అవినీతి' తిమింగలాలు!





ఏడీ శ్రీనివాసులు ఇచ్చిన రెవెన్యూ స్కెచ్‌లో నిర్మాణాలు అటవీ భూమిలో జరుగుతున్నాయని తేటతెల్లమవుతోంది. మరి ఫారెస్ట్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు? నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సిన హెచ్‌ఎండీఏ అధికారులు ఏసీ గదుల్లో కూర్చుని ఫైళ్లు ఎలా క్లియర్ చేశారు? 'నమిశ్రీ' నుంచి ముట్టిన ముడుపుల మత్తులో అధికారులు అటవీ సంపదను పణంగా పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### 3. ఫోర్జరీ 'రాయుళ్ల'పై ఎఫ్ఐఆర్ ఉన్నా బరితెగింపు!

ఈ వ్యవహారంలో ఫోర్జరీ పత్రాల బాగోతం బయటపడటంతో ఆర్డీఓ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలకు ఆదేశించారు. సంస్థ ప్రతినిధులు అమరేందర్ రెడ్డి, ధర్మవీర్ రెడ్డిలపై ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సింది పోయి.. ఇక్కడ రియల్టర్ల అక్రమ నిర్మాణాలు చకచకా సాగిపోతున్నాయి. పోలీసులకు దొరికినా, అధికారులకు ఆధారాలు ఇచ్చినా పనులు ఆపకపోవడం వెనుక ఉన్న 'అదృశ్య హస్తం' ఎవరిది?

### 4. మున్సిపల్ అధికారుల 'లూటీ' రాజకీయం!

నాగోల్ సర్కిల్ డీసీ రవీందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి మధు తీరుపై బాధితులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు అందినా "మాకు సంబంధం లేదు.. హెచ్‌ఎండీఏను అడగండి" అంటూ తప్పించుకోవడం ముమ్మాటికీ బాధ్యతారాహిత్యమే. క్షేత్రస్థాయిలో అక్రమాలను అడ్డుకోవాల్సిన లోకల్ బాడీ అధికారులు ముడుపుల కోసం కళ్లు మూసుకున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి.



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500
1. District Rachakonda P.S. Ibrahimpatnam Year 2025 FIR No. 293/2025 Date 18-06-2025




మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ అక్రమ సామ్రాజ్యం వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు.

### 5. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 'కాసుల' కటకట!

ప్రాజెక్టు అక్రమమని ఆధారాలతో వార్తా కథనాలు వస్తున్నా, ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు ఆపకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. భారీగా చేతులు మారిన ముడుపుల వల్లే అక్రమ డాక్యుమెంట్లకు చట్టబద్ధత కల్పిస్తున్నారా? ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి, ప్రైవేటు వ్యక్తుల జేబులు నింపే ఈ దందాలో రిజిస్ట్రేషన్ శాఖ వాటా ఎంత?

### 6. సామాన్యుడా.. జాగ్రత్త! నమిశ్రీ నమ్మితే నట్టేట మునగడమే!

మధ్యతరగతి ప్రజల కష్టార్జితాన్ని రియల్ మాఫియా దోచుకుంటోంది. రేపు ప్రభుత్వం ఈ అనుమతులను రద్దు చేస్తే ప్లాట్లు కొన్న వారి పరిస్థితి ఏమిటి? 'రేరా' (RERA) నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ ప్రాజెక్టుకు బ్యాంకులు రుణాలు ఎలా ఇచ్చాయి? సామాన్యుల తడిగుడ్డతో గొంతు కోస్తున్న నమిశ్రీ సంస్థ బాధితులకు జవాబుదారీ ఎవరు?

మున్సిపల్ శాఖామాత్యులు సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ అక్రమ సామ్రాజ్యంపై దృష్టి సారించాలి. అవినీతి అధికారుల భరతం పట్టి, అటవీ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు: జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

వై.ఎస్.ఆర్ కడప జిల్లా, మార్చి 17(భారత శక్తి): గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మవద్దని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని, జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు సంభందిత అధికారులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి డా. నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలోని 58 గ్యాస్ ఏజెన్సీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అలాగే సంభందిత డివిజనల్ అధికారులను పర్యవేక్షణాధికారులుగా నియమించమన్నారు. జిల్లా మరియు డివిజనల్ స్తాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా యల్.పి.జి. నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపడుతామని తెలిపారు. జిల్లాలో గృహ అవసరాల వినియోగ గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో



వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 25/45 రోజులు (పట్టణ/గ్రామీణ వినియోగదారులు) గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు మరియు ఇతర అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో నిలుపుదల ఉండదని స్పష్టం చేశారు. అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా పాలన యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.21 Kg) వాణిజ్యఅవసరాల కోసం తరలించిన/ వినియోగించిన అట్టి వారిపై నిత్యావసరాల చట్టం 1955, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్- తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా, మార్చి 17(భారత శక్తి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, త్రాగునీరు, టాయిలెట్స్ వంటశాల, 6వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠం చదివించి మ్యాథ్స్ చేయించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. స్కూల్ ఆవరణలో శిధిలావస్థలో ఉన్న స్కూల్ గదులను వాటి వివరాలను అడిగి తెలుసుకుని దానిని తొలగించి, సదనం చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ తహసిల్దార్ కవిత, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహిస్తాం

**: అదనపు కలెక్టర్ మధుమోహన్**



కామారెడ్డి జిల్లా, మార్చి 17(భారత శక్తి): జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు. ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగంతో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతులపై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని, అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎమ్ఎమ్ఎస్ పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణలో సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఓ మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం తో అధిక దిగుబడులు పొందొచ్చు

**: ఎంఏఓ వాసుదేవారెడ్డి, ఏఈఓ గోవర్ధన్**



రేగొండ, మార్చి 17 ( భారత శక్తి): ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్ కొత్తపల్లి గ్రామాల్లోని రైతులకు మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏఈఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందుతూ, క్రిమిసంహారక రసాయన మందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఏఈఓ గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్ఎంఎన్ఎఫ్ పథకం కింద నారాయణపూర్ కొత్తపల్లి గ్రామాల్లోని 125 మంది రైతులను ఒక క్లస్టర్ గా ఎంపిక చేసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతోపాటు భూసారాన్ని పెంచుకోవచ్చని అలాగే రసాయన రహిత పద్ధతుల్లో పండించే పంటలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎడిఎ, సిఆర్పి లు, పున్నం రాజిరెడ్డి, రవీందర్, గోపాల్ రావు,రమేష్,శ్రీనివాస్, శ్యామ్ రావు, బాలకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా, మార్చి 17 (భారత శక్తి):హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ ని, అంతర్గత రోడ్లు, సభాస్థలిని, మొక్కలు నాటడం, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య,మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17(భారత శక్తి ):హాస్పటల్ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు, హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు, హాస్పిటల్ లోని సిబ్బంది హాజరు పట్టిక, స్టోర్ స్టాక్ రిజిష్టర్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, డ్యూటీ ఆర్డర్స్, రిజిస్టర్, వైద్య పరీక్షలు నిర్వహించే ఇండెంట్ రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ లను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హాస్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. వివిధ ఆరోగ్య సమస్యల వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి నిరుపేద సామాన్య ప్రజలు తదితరులు వైద్యం కోసం రావడం జరుగుతుందని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు , ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో నాణ్యమైన, వేగమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, డయాలసిస్ పేషంట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పేషంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేయాలని, హాస్పిటల్ ప్రాంతంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ లో పేషెంట్లకు వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కౌన్సిలర్లు



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 17 (భారత శక్తి) : ములుగుమున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య పనులను పరిశీలించిన పురపాలక సంఘం కౌన్సిలర్లు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగులో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగనున్నాయి. మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి, వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా ఆధ్వర్యంలో బైకాని అనూష, బైకాని సునీత, గంద్రకోట వాణి, గుంటోజు పావని, కొత్త సురేందర్ కౌన్సిలర్ల బృందం మంగళవారం 18వ వార్డులో పనులను పర్యవేక్షించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వాటినివెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు హమ్మయ్యా.. మా కాలనీలు అభివృద్ధి జరుగుతాయని, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.